# Kamineni Hosp. doctors give CPR training to cops

DC CORRESPONDENT
HYDERABAD, MARCH 20

On "World Head Injury Awareness Day," medical professionals at Kamineni Hospitals stressed the significance of teaching police officers how to recognise the symptoms and signs of head injuries as well as how to perform Cardiopulmonary Resuscitation (CPR) in an emergency because they are frequently on duty in public and frequently encounter head injuries and sudden heart attacks.

During the conference at Kamineni Hospitals in LB Nagar, Rachakonda police commissioner D.S. Chauhan highlighted the importance of training the police personnel with the essential knowledge and abilities needed to conduct CPR.

A large number of police officers from various parts of the city and neighbouring districts took part in the conference.




Rachakonda police commissioner D.S. Chauhan along with Kamineni Hospitals doctors during the conference in LB Nagar on Monday. — DC

**A LARGE number of police officers from various parts of the city and neighbouring districts took part in the conference.**

Doctors presented pictures and videos to explain different types, causes, signs, symptoms, and appropriate responses.

They were given the necessary training in performing CPR, including chest compressions and rescue breathing.

"Police officers are constantly exposed to head injuries and heart attacks. Head injuries can occur in a variety of situations, including altercations, motor vehicle accidents, and falls. It is critical for police personnel to recognise and respond to signs and symptoms of head injuries. They should be able to conduct CPR, which can save lives in an emergency situation," Chauhan stated.

HYDERABAD

# Talk on CPR Training

Kamineni Hospitals, LB Nagar organised an awareness talk on 'Head Injuries and CPR Training' for police personnel on the occasion of World Head Injury Awareness Day on Monday. The talk was aimed at providing police officers with the necessary knowledge and skills to handle head injuries and perform CPR in emergency situations. The programme included a comprehensive talk on head injury awareness, covering topics such as the types and causes of head injuries, signs and symptoms.

## పోలీసులు, డాక్టర్ల సమన్వయంతోనే

# ఆరోగ్యభద్రత

- బాధితులను గోల్డెన్ అవర్‌లో దవాఖానకు చేర్చితే కాపాడుకోవచ్చు
- కారుకు సీటుబెల్టు, బైక్‌కు హెల్మెట్ తప్పనిసరి
- ప్రపంచ హెడ్ ఇంజ్యూరీ అవేర్‌నెస్ డే కార్యక్రమంలో సీపీ డీఎస్ చౌహాన్





కార్యక్రమంలో మాట్లాడుతున్న రాచకొండ కమిషనర్ సీపీ డీఎస్ చౌహాన్, రోడ్డు ప్రమాదంలో తలకు గాయమైన బాధితుడికి అందించాల్సిన చికిత్సపై పోలీసులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మన్సూరాబాద్, మార్చి 20 : రోడ్డు ప్రమాదంలో తలకు గాయమైతే గంటలోపు సరైన చికిత్స అందితే ప్రాణాలను కాపాడుకోవచ్చని రాచకొండ పోలీస్ కమిషనర్ సీపీ డీఎస్ చౌహాన్ అన్నారు. ప్రపంచ హెడ్ ఇంజ్యూరీ అవేర్‌నెస్ డేను పురస్కరించుకొని ఎల్బీనగర్ కామినేని దవాఖానలోని ఆడిటోరియంలో సోమవారం హెడ్ ఇంజ్యూరీ, కార్డియో పల్మనరీ రిసస్‌టేషన్ (సీపీఆర్)పై పోలీస్ సిబ్బందికి అవగాహన కల్పించారు. తలకు గాయమైన వెంటనే ఎలా వ్యవహరించాలి, అత్యవసర పరిస్థితుల్లో కార్డియో పల్మనరీ రిసస్‌టేషన్ ఏ విధంగా చేయాలనే దానిపై కామినేని వైద్య సిబ్బంది పోలీసులకు ప్రాక్టికల్‌గా చేసి చూపారు. దాని వివరాలు, చికిత్సకు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలను చేసి చూపారు. తలకు అయ్యే గాయాలు, వాటిలో రకాలు, కారణాలు, సంకేతాలు, లక్షణాలు, తగిన స్పందన, చికిత్స వంటి అంశాలను పోలీసు సిబ్బందికి డాక్టర్లు సమగ్రంగా వివరించారు. సీపీ డీఎస్ చౌహాన్, కామినేని హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ గాయత్రి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ డీఎస్ చౌహాన్ మాట్లాడుతూ పోలీసులు, డాక్టర్ల సమన్వయంతో ప్రతి వ్యక్తి సమాజం ఆరోగ్యంగా, భద్రంగా ఉంటుందని తెలిపారు. వ్యాయామం ప్రాధాన్యత ఎంతో గుర్తించి నివారించవచ్చని అన్నారు. కామినేని హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ప్రతి పది నిమిషాలకు ఒక్కరు చొప్పున తలకు తగిలిన తీవ్ర గాయాలతో వ్యక్తి చనిపోతున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగిన గంటలోపు బాధితుడిని సమీప ఆస్పత్రికి చేర్చాలని.. గోల్డెన్ అవర్‌లో చేర్చడం వలన ప్రాణాలను కాపాడవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కామినేని హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ శశిధర్, ఎల్బీనగర్ డీసీపీ బి.సాయిశ్రీ, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శిరస్త్రాణమే శిరోధార్యం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీ చౌహాన్. చిత్రంలో డా.జీఎల్, డా.గాయత్రి కామినేని, డా.శశిధర్, డీసీపీలు సాయిశ్రీ, శ్రీనివాస్

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనదారులు తప్పకుండా శిరస్త్రాణం ధరించి.. తమ ప్రాణాలను కాపాడుకోవాలని రాచకొండ సీపీ డి.ఎస్.చౌహాన్ సూచించారు. ప్రమాదంలో గాయపడినప్పుడు ప్రథమ చికిత్సతో, గుండెపోటుకు గురైన వ్యక్తికి సీపీఆర్ చేయడంతో ప్రాణాలు నిలపొచ్చని అన్నారు. 'వరల్డ్ హెడ్ ఇంజూరీ అవేర్‌నెస్ డే'ను పురస్కరించుకుని సోమవారం ఎల్బీనగర్‌లోని కామినేని ఆసుపత్రిలో పోలీస్ సిబ్బంది కోసం అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాచకొండ సీపీ డి.ఎస్.చౌహాన్ మాట్లాడుతూ.. పోలీసులు బహిరంగ ప్రదేశాల్లో పనిచేస్తూ తలకు గాయాలు, గుండెపోటు వంటి కారణాలతో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, ఇలాంటి సమయంలో ప్రథమ చికిత్స, సీపీఆర్ చేస్తే ఫలితం ఉంటుందన్నారు. పోలీసులు వీటిపై శిక్షణ పొందాల్సిన అవసరం ఉందన్నారు. తలకు అయ్యే గాయాలు గుర్తించి తగిన విధంగా స్పందించడం ముఖ్యమన్నారు. సీపీఆర్ ఎలా చేయాలో తెలుసుకోవాలని సూచించారు. కామినేని ఆసుపత్రి సీవోవో డా. గాయత్రి కామినేని మాట్లాడుతూ.. తలకు బలమైన గాయం కారణంగా దేశంలో ప్రతి 10 నిమిషాలకు ఒక మరణం సంభవిస్తుందన్నారు. సమాజంలో సత్సంబంధాలకు భద్రత, శ్రేయస్సుకు కామినేని ముందుంటుందన్నారు. పోలీసు సిబ్బందికి అవసరమైన శిక్షణ, సీపీఆర్‌పై అవగాహన కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. కామినేని ఆసుపత్రి ఎండీ డా.శశిధర్, ఎల్బీనగర్ డీసీపీ డి.సాయిశ్రీ, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్, ఏసీపీలు శ్రీధర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.



సీపీఆర్ శిక్షణలో..

# సీపీఆర్ పై పోలీసులకు శిక్షణ అవసరం

- రాచకొండ సీపీ డి.ఎస్. చౌహాన్



మల్కాజిగిరి, ముద్ర : సీపీఆర్ లపై శిక్షణ పొందడం ద్వారా పోలీసులే ఎన్నో ప్రాణాలు కాపాడవచ్చని రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. ప్రపంచ హెడ్ ఇంజ్యూరీ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని ఎల్.బి. నగర్ కామినేని హాస్పిటల్ లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు కామినేని హాస్పిటల్స్ కు నా హృదయపూర్వక అభినందనలు. పోలీసులు ఎల్లప్పుడూ బహిరంగ ప్రాంతాల్లో పనిచేస్తూ, తలకు గాయాలు, ఆకస్మిక గుండెపోటులను ఎదుర్కొంటున్నారు. వాగ్వాదాలు, మోటారు వాహన ప్రమాదాలు, పడిపోవడం వంటి వివిధ పరిస్థితులలో తలకు గాయాలు సంభవించవచ్చు. గాయాల లక్షణాలను గుర్తించడం, తగిన విధంగా స్పందించడం చాలా ముఖ్యం. అవసరంగా వారు సీపీఆర్ ని ఎలా నిర్వహించాలో కూడా తెలుసుకోవాలని అన్నారు. తలకు గాయాలైన సందర్భంలో ఎలా వ్యవహరించాలి. అత్యవసర పరిస్థితుల్లో కార్డియో పల్మనరీ రిససిటేషన్ సీపీఆర్ నిర్వహించడానికి పోలీసు అధికారులకు, సిబ్బందికి అవసరమైన అవగాహన, నైపుణ్యాలను నిపుణులు వివరించారు. కార్యక్రమంలో ఎల్బీ నగర్ డీసీపీ డి. సాయి శ్రీ, ఎల్బీ నగర్ డీసీపీ (ట్రాఫిక్) డి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రతిభావంతమైన పోలీసు వ్యవస్థే....

# ప్రజల ప్రాణాలకు రక్షణ

## రాచకొండ పోలీస్ కమీషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్




ఎల్.బి.నగర్ మార్చి20(విజయక్రాంతి-ప్రతినిధి) ప్రతిభావంతమైన పోలీసు వ్యవస్థే ప్రజల ధన, మాన ప్రాణాలకు నిరంతరం రక్షణగా నిలుస్తుందని రాచకొండ కమిషనరేట్ పోలీస్ కమీషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్ పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ హెడ్ ఇంజ్యూరీ అవేర్‌నెస్ డే(అంతర్జాతీయ తల గాయాలపై అవగాహన దినోత్సవం) రోజును పురస్కరించుకుని ఎల్.బి.నగర్ కామినేని ఆసుపత్రిలో రాచకొండ పోలీసు సిబ్బందికి తలగాయాలు, సిపిఆర్ శిక్షణ నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఎల్.బి.నగర్ డీసీపీ సాయిశ్రీ, ఎల్.బి.నగర్ జోన్ ట్రాఫిక్ డీసీపీ డి శ్రీనివాస్‌తో కలిసి సిపి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతు అత్యవసర పరిస్థితుల్లో ప్రజల యొక్క ధన, మాన, ప్రాణాలకు పోలీసు వ్యవస్థే రక్షణగా నిలవడం పరిపాటేనన్నారు. ప్రస్తుత తరుణంలో అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు స్పందించాల్సిన తీరుపై తల గాయాలు, సిపిఆర్ శిక్షణ ఎంతో అవసరమన్నారు. తలకు అయ్యే గాయాలు అనేక రకాలుగా ఉంటాయని అందుకు అవగాహన కల్పించడం కోసం ముందుకు వచ్చిన కామినేని హాస్పిటల్ యాజమాన్యానికి సీపీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. నిత్యం రద్దీ ప్రాంతాల్లో పనిచేసే పోలీసులకు రోజు ఏదో సందర్భంలో